హదీసు 11 الحديث

# సందేహాలకు దూరంగా వుండాలి

عَنْ أَبِي مُحَمَّدٍ الْحَسَنِ بْنِ عَلِيِّ بْنِ أَبِي طَالِبٍ سِبْطِ رَسُولِ اللَّهِ ( ﷺ ) وَرَيْحَانَتِهِ ( رضي الله عنه ) ، قَالَ: حَفِظْت مِنْ رَسُولِ اللَّهِ ( ﷺ ) "دَعْ مَا يُرِيبُك إلَى مَا لَا يُرِيبُك".

رَوَاهُ التِّرْمِذِيُّ [رقم:٢٥١٨]، وَالنَّسَائِيّ [رقم: ٥٧١١]، وَقَالَ التِّرْمِذِيُّ: حَدِيثٌ حَسَنٌ صَحِيحٌ.

## పదాల విశ్లేషణ

**اَلسِّبْطُ 'అస్ సిబ్తు' :**
(ఏక) : (బహు) 'అల్ అస్బాతు' اَلْاَسْبَاطُ మనుమడు అంటే కూతురి కొడుకు, అదే కూమారుడు యొక్క కొడుకు అయితే 'హఫీదున్'

**رَيْحَانٌ 'రైహానున్' :**
(ఏక) : (బహు) 'రయాహీనున్ رَيَاحِيْنٌ మంచి సువాసన గల పుష్పం. ఇది సూచిక ప్రేమ పట్ల, సంతోషము పట్ల, పురోగతి / అభివృద్ధి పట్ల. ఎలాగైతే మంచి సువాసన గల పుష్పముతో ఆనందము ఉత్తేజము మరియు ఉత్సాహము లభిస్తుందో దాన్ని పోల్చి మనుమడు పట్ల 'రైహానతున్' అని చెప్పబడింది.

**دَعْ 'దఅ్' :**
వదిలివేయి, విడనాడు. 'వదఅ' , 'యదవు' (క్రియ) వదిలివేశాడు, విడనాడాడు.

**رَابَ 'రాబ':**
(క్రియ) 'యురీబు' يُرِيْبُ సందేహములో పడ్డాడు, సందేహించాడు, సంసయంలో పడ్డాడు.

## అనువాదం

హజ్రత్ అబూ ముహమ్మద్ హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ (ﷺ) కథనం: నేను దైవ ప్రవక్త (ﷺ) తో ఈ వాక్యాలు కంఠస్తం చేసుకున్నాను: "నిన్ను సందేహంలో పడవేసే వస్తువులని వదిలి, సందేహములో పడవేయని వాటిని అంగీకరించు".

పుస్తక సూచనలు

తిర్మిజి (హసన్) -2518, నసాయి-5711
తెలుగు రియాజుస్సాలిహీన్ 1- పేజి 106, హ55.

## హదీసు ప్రయోజనాలు

1. సందేహమున్న దాన్ని విడనాడుట మనసుకు నెమ్మదిని, శాంతిని కల్గిస్తుంది. దాని ద్వారా సంసయం నుండి రక్షణ వుంటుంది.
2. సందేహమున్న వాటిని విడనాడటం ఉత్తమ లక్షణం. ఇది కేవలం స్థిరత్వం గల వారికి మాత్రమే దక్కుతుంది. దాని పట్ల ప్రవక్త (ﷺ) వారు 'సహాబాల'కు నొక్కి చెప్పడం జరిగింది. వారు స్థిరత్వములో మహోన్నతులు.
3. ఏదైన కార్యం పట్ల సంకల్పం చేసినప్పుడు నిలకడగా ఉండాలి. ఎట్టి పరిస్థితిలో సందేహానికి, సంసయనికి గురి కాకూడదు. కొన్ని సార్లు అలాంటి కార్యాలకి పాల్పడి సిగ్గుకి లోనవుతారు. ఇంకా దానిపై నిందించుకుంటారు.
4. ఇస్లాం ధర్మములో అసంతృప్తికి అశాంతికి చికిత్స వుంది.
5. సందేహమైన విషయాలతో భయభీతి కలిగివుండటం **'ముస్తహబ్'** మెచ్చుకోదగినది.
6. మనశ్శాంతికై ప్రోత్సాహించబడింది.
7. చిన్న పిల్లలకు విధ్యాబోధన పట్ల ప్రోత్సాహించబడింది.

## హదీసు ఉల్లేఖులు

### హజ్రత్ అబూ ముహమ్మద్ హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) :

అబూ ముహమ్మద్ హసన్ బిన్ అలీ. దైవ ప్రవక్త (ﷺ) యొక్క మనమడు, హృదయానికి ఆనందం మరియు ప్రపంచములో తమకు వెదజల్లే సువాసనగా ఉండిరి. స్వర్గపు యువకుల నాయకుల్లో వీరు కూడ ఒకరు. వీరి తండ్రి అయిన అలీ బిన్ అబూతాలిబ్ (رضي الله عنه) గారు **'షహీద్'** (అమరగతులు) అయిన తరువాత వారిని 'ఖలీఫా'గా నిర్ణయించుకోవటం జరిగింది. కాని తన 'ఖిలాఫత్' కాలము యొక్క 7 నెలలు గడిచిన తరువాత హి.శ 41వ సం॥లు॥ **'జుమాదిల్ ఉలా'** మాసములో 'అమీరె **ముఆవియహ్'** పక్షాన తన ఖిలాఫత్‌ని విడనాడుతున్నట్లు విజ్ఞప్తి చేసారు. ఎందుకంటే ముస్లింల ఇరు వర్గాల్లో ఎలాంటి రక్తపాతం జరగకూడదని. హి.శ 49 లేదా 59వ సంవత్సరము 'మదీన'లో మరణించారు. తమరు 'బఖీ'లో ఖననం చేయబడ్డారు. తమరు దానవులు, సహనశీలిడు, మంచిని ఎప్పుడూ మెచ్చుకునే వారు. ప్రజల్లో సాహిత్యపరంగా మాట్లాడటంలో ఉన్నతులు. హదీసు గ్రంథాల్లో 13 హదీసులు ఆయనతో ఉల్లేఖించియున్నాయి. (రి.సా. ఉర్దు-1,పేజి:105)